క్లుప్తంగా

కులగణన చేపట్టాలి



ఐక్యత చాటుతున్న బీసీ నేతలు

తిరుపతి కల్చరల్: కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దేశ వ్యాప్తంగా ఓబీసీ కుల జనగణనను గ్రామ గ్రామాన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీపీ మండల్–2 ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. బీసీ కుల జనగణన ఇప్పటి కాదని, ఇది క్రీస్తు పూర్వం నుంచే ఉందన్నారు. జస్టిస్ రోహిణి కమిషన్ పేర్కొన్నట్లుగా బీసీ సమాజం అభివృద్ధిలో అసమానతలు తొలగించే అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘ నేతలు నాగరాజు గౌడ్, కుమ్మరి క్రాంతికుమార్, జ్ఞాన జగదీష్, మధు ఆచారి, బ్రహ్మాజీ, కిరణ్‌కుమార్, సోమశేఖర్, నాగేంద్ర పాల్గొన్నారు.

మామిడి రైతులకు అవగాహన



మామిడి రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త సుధాకర్

భాకరాపేట: వర్షాధార మామిడిలో హైడ్రోజెల్ వాడకంతో మొక్క మొదలలో ఎక్కువ రోజులు తేమశాతం ఉంటుందని రాస్ ఉద్యానవన శాస్త్రవేత్త పీఎస్ సుధాకర్ తెలిపారు. గురువారం చిట్టిచెర్ల పంచాయతీ పరిధిలోని మామిడి రైతులకు రాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క మామిడి చెట్టుకు పూసా హైడ్రోజెల్ గుళికలను 125 గ్రాములు చొప్పున వేయాలని సూచించారు. దీంతో బెట్ట పరిస్థితుల్లో కూడా చెట్టు త్వరగా చిగుళ్లు వేసి మంచి పూతకు వస్తుందని తెలిపారు.

వెంకన్నకు నృత్య నీరాజనం



మహతి కళాక్షేత్రంలో నృత్య ప్రదర్శన

తిరుపతి కల్చరల్: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి నగరంలోని పలు కళా వేదికలపై కళాకారులు, సంగీత, నృత్యాభినయాలతో గరుడ వాహనదారుడైన వెంకన్నకు ఘన నీరాజజన పలికారు. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి, అన్నమాచార్య కళామందిరం, శ్రీరామచంద్రపుష్కరిణీ వేదికలపై సంగీత, నృత్య, నాటక, ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా మహతిలో జయలక్ష్మీ, జితేంద్ర కళాబృందం ప్రదర్శించిన నృత్యరూపకం ఆకట్టుకుంది. అన్నమాచార్య కళామందిరంలో అరవింద్ ఆర్ట్స్ అకాడమీ వారి నృత్యాభినయం భక్తి పారవశ్యంగా సాగింది. శ్రీరామచంద్ర పుష్కరిణి కళా వేదికపై ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థులు కీర్తి, తేజస్వి ఆలపించిన భక్తి సంకీర్తనలు సభికులను అలరింపజేశాయి.

22న మహతిలో బహురూప కళా విన్యాసం



సమావేశంలో మాట్లాడుతున్న మృదంగ విద్వాంసుడు పీఎస్‌వీ మురళీకృష్ణ

తిరుపతి కల్చరల్: శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహతి కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు నారాయణతే నమో నమో సంకీర్తన బహురూప కళా విన్యాస ప్రదర్శన చేపడుతున్నట్లు మృదంగ విద్వాంసుడు పీఎస్‌వీ మురళీకృష్ణ తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. వినూత్న రీతిలో నారాయణతే నమో నమో అన్నమయ్య సంకీర్తనను ఒకే వేదికపై విభిన్న రాగాలలో 13 కళారూపాల ద్వారా 65 మంది కళాకారులతో ఈ మహోత్తర కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు కళాకారుడు కె.సుబ్రమణ్యం పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన యూనియన్ బ్యాంక్ అధికారులు



కలెక్టర్‌తో యూనియన్ బ్యాంక్ అధికారులు

తిరుపతి అర్బన్: కలెక్టరేట్‌లో గురువారం కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్(సెంట్రల్ ఆఫీస్)సారంగి మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి మొక్కలను అందజేశారు. వారితోపాటు తిరుపతి రీజనల్ మేనేజర్ రాంప్రసాద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్ ఉన్నారు.



భక్తులతో చైర్మన్ కరుణాకరరెడ్డి మాటామంతి



గరుడ వాహన సేవ ముందు భూమన దంపతులు



డెప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డి, కమిషనర్ హరిత తదితరులు

శేషాచలంపై 'గరుడ' సందడి

తిరుమల కొండపై గరుడవాహన సేవ కోలాహలం నెలకొంది. లక్షలాది మంది భక్తులు గరుడినిపై స్వామివారిని చూసి తరించారు.





గ్యాలరీల్లోని భక్తులకు మందుల పంపిణీ, భక్తులకు అన్నప్రసాదాల పంపిణీ



శ్రీవారి గరుడసేవను వీక్షించేందుకు గ్యాలరీల్లో వేచిఉన్న అశేష భక్త జనం

ఏడుకొండలు బస్టాండ్‌లో.. 'గరుడ' సేవా కార్యక్రమాలు



పాలు, బిస్కెట్లు పంపిణీ

తిరుపతి అర్బన్: తిరుమల శ్రీవారి గరుడోత్సవం సందర్భంగా తిరుపతి ఏడుకొండల బస్టాండ్‌లో గురువారం ఆర్టీసీ ఉద్యోగ సంఘం నేతలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఆర్టీసీ వైఎస్ఆర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుమలకు వెళుతున్న భక్తులకు, ఆర్టీసీ ఉద్యోగులకు పాలు, టీ, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్‌ను తిరుపతి డీపీటీవో చెంగల్‌రెడ్డి, చిత్తూరు డీపీటీవో జితేంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కేసీ రెడ్డి, బలరాం, ప్రకాశం ఆర్థిక సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ ఎంప్లాయ్ అసోసియేషన్ నేతలు అర్జునయ్య, నరసింహులు, తులసీరెడ్డి, రాంబాబు, మస్తాన్ పాల్గొన్నారు, అంతేకాకుండా తిరుపతి డెప్యూటీ సీటీఎం భాస్కర్, ఏటీఎం రామచంద్రనాయుడు, కార్గో జిల్లా మేనేజర్ సురేంద్రబాబు, డీఎం బాలాజీ, శ్రీకాళహస్తి డీఎం రాజవర్ధన్‌రెడ్డి, మంగళం డీఎం భాస్కర్‌రావు, అసిస్టెంట్ డీఎం నిర్మల తదితరులు హాజరయ్యారు. మరోవైపు ఆర్టీసీ బహుజన ఎంప్లాయిస్ ఫెడరేషన్ నేతృత్వంలో భక్తులకు,ఉద్యోగులకు రొట్టె, పాలు పంచారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆనందయ్య, జిల్లా అధ్యక్షుడు పరశురాం, తిరుపతి డివిజన్ అధ్యక్షుడు ఎంవీఎస్ మణ్యం పాల్గొన్నారు.

లలితా త్రిపుర సుందరిగా గంగమ్మ



శ్రీలలిత త్రిపుర సుందరీదేవి అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీతాతయ్యగుంట గంగమ్మ

తిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో దసరాఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు గురువారం అమ్మవారు శ్రీలలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్, పాలక మండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధనలక్ష్మిగా శ్రీకన్యకాపరమేశ్వరి దర్శనం

కొత్త వీధిలోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శ్రీధనలక్ష్మీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని సుమారు 35 లక్షల కరెన్సీ నోట్లతో సర్వాంగ సుందరంగా శ్రీధనలక్ష్మీ అలంకరణలో కొలువుదీర్చి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ పాలక మండలి చైర్మన్ సత్యనారాయణ, కార్యదర్శి దిండుకుర్తి నరసింహులు, కోశాధికారి శిరీష మంజునాథ్, సభ్యులు పాల్గొన్నారు.

నారాయణిగా శ్రీమూలస్థాన ఎల్లమ్మ

చంద్రగిరి: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చంద్రగిరి గ్రామ దేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ అమ్మవారు గురువారం సాయంత్రం నారాయణి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్‌రెడ్డి, ఈఓ తిమ్మారెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను వినియోగించుకోండి



పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

పాకాల: ఓబులశెట్టివారిపల్లి పంచాయతీలోని జెడ్పీ హైస్కూల్‌లో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ప్రభాకర్ తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు జగనన్న సురక్ష కార్యక్రమంలో పౌష్టికాహార స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. శిబిరంలో సుమారు 300 మంది వైద్యం పొందారు. సర్పంచ్ గిరిధర్‌రెడ్డి, డాక్టర్లు లక్ష్మీపూజిత, మంజులవాణి, ప్రత్యూష, దస్తగిరి సాబ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కృష్ణవేణి, కార్యకర్తలు నాగభూషణమ్మ, రజిని, గీత, రాధ తదితరులు పాల్గొన్నారు.

దాసు నియామకం టీటీడీ ఉద్యోగులకు గర్వకారణం



దాసును ఘనంగా సత్కరిస్తున్న టీటీడీ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు

తిరుపతి తుడా: తిరుపతి కోఆపరేటివ్ బ్యాంక్ నామినేటెడ్ డైరెక్టర్‌గా తాటిపర్తి దాసు నియమితులవ్వడం టీటీడీ ఉద్యోగులకే గర్వకారణమని టీటీడీ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రెడ్డివారి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు టీటీడీ పరిపాలన భవనం ప్రాంగణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనంలో టౌన్ బ్యాంక్ నామినేటెడ్ డైరెక్టర్‌గా నియమితులైన దాసును గురువారం రిటైర్డ్ ఉద్యోగులు, టీటీడీ ఉద్యోగులు ఆయన్ను గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ట్రెజరర్‌గా పనిచేస్తున్న దాసు సేవలను గుర్తించి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి టౌన్ బ్యాంకు నామినేటెడ్ డైరెక్టర్‌గా అవకాశం కల్పించారని రెడ్డివారి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ ఈవోలు సుబ్రహ్మణ్యం, గోవిందరెడ్డి, వేణుగోపాల్, బేబీ సరోజ, ఉద్యోగ సంఘాల నాయకులు గోల్కొండ వెంకటేష్, టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్ చైర్మన్ చీరల కిరణ్, డైరెక్టర్లు వాసు, హేమలత, ఎంవీఎస్ నాయకులు గంగయ్య, వాసు, వెంకటేష్, ధనంజయ, లోకచంద్ర పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్ర జగనన్న లక్ష్యం

- పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు



జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులను అందిస్తున్న సర్పంచ్ దామినేటి కేశవులు

తిరుపతి రూరల్: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు కొనియాడారు. గురువారం పేరూరులో ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. దామినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందం ఆరోగ్య పరీక్షలు నిర్వహించింది. 72 మందికి కంటి అద్దాలు అందజేశారు. వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులను అందించారు. ఈనెల 21న హరిపురం కాలనీ స్కూల్, 23న విద్యానగర్ సచివాలయంలో ఈ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మాధవి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివాహ కానుక పంపిణీ



చంద్రగిరిలో వరుడి కుటుంబ సభ్యులకు పెళ్లికానుకను అందజేస్తున్న నాయకులు

చంద్రగిరి: ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందజేసిన ఎమ్మెల్యే వివాహ కానుకను వైఎస్ఆర్ సీపీ నాయకులు వరుడికి అందజేశారు. గురువారం మండల పరిధిలోని రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీశశాంక్, బబితలకు వివాహం నిశ్చయమైంది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి నాయకులతో కలసి నూతన వధూవరులకు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పంపించిన బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, భాసికం, మహార్ధపు పట్టు వస్త్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, అమ్మవారి పసుపు–కుంకుమతో కూడిన కానుకను అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవతి, ప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ మునార్‌బీ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణముఖిని చెరబడుతున్నారు

- యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
- పట్టించుకోని సెబ్, రెవెన్యూ అధికారులు



వేదాంతపురం వద్ద మామిడితోటల్లో ఇసుక అక్రమ రవాణా

తిరుపతి రూరల్: మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతోంది. మండలంలో ప్రవహిస్తున్న స్వర్ణముఖి నదిని ఇసుకాసురులు చెరబట్టారు. ముఖ్యంగా సీగొల్లపల్లి, దుర్గసముద్రం, చిగురువాడ, వేదాంతపురం పంచాయతీల పరిధిలో ట్రాక్టర్ల ద్వారా జోరుగా అక్రమ రవాణా చేస్తున్నారు. మామిడి తోటల్లోకి సైతం చొరబడి రాత్రికి రాత్రే 20 అడుగులకు పైగా ఇసుకను తోడేస్తున్నారు. దీంతో ఏళ్ల వయస్సు ఉన్న చెట్లు కూలిపోయి, చచ్చిపోతున్నాయి. ముఖ్యంగా వేదాంతపురం, తనపల్లి పంచాయతీల్లో ఈ అక్రమ రవాణా ఎక్కువగా ఉంది. గ్రామస్థాయి వీఆర్వోలు, కింది స్థాయి సెబ్ సిబ్బంది అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే జగనన్న లక్ష్యం





వైద్య సేవలు పర్యవేక్షిస్తున్న మేయర్ శిరీష, కమిషనర్ హరిత, వైద్య పరీక్షల కోసం శిబిరానికి పోటెత్తిన ప్రజలు

తిరుపతి తుడా: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యం సురక్షితంగా ఉండాలన్న గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని నగర మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదు ప్రాంతాల్లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించారు నగర మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత వైద్య శిబిరాలను ప్రారంభించి వైద్య సేవలను పర్యవేక్షించారు. మేయర్ శిరీష మాట్లాడుతూ డబ్బులు లేక ఏ ఒక్కరూ అనారోగ్యంతో వైద్యం కోసం ఎదురు చూడకూడదన్న గొప్ప సదుద్దేశంతో వైద్యరంగంలో సీఎం విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. కమిషనర్ హరిత మాట్లాడుతూ నగరంలో 100 వైద్య శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మేయర్ శిరీష రోగులకు వైద్య పరీక్షలను స్వయంగా నిర్వహించారు. ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ యువ అన్వేషరెడ్డి, కార్పొరేటర్ శాలిని రెడ్డి, ఇతర కార్పొరేటర్లు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు తూకివాకం మహి, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య, సుమతి పాల్గొన్నారు.

వేగంగా అభివృద్ధి పనులు

తిరుపతి తుడా: నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి.హరిత తెలిపారు. పాత మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ నూతన ఆధునిక భవన నిర్మాణ పనులను గురువారం ఆమె ఇంజినీర్లతో కలిసి పరిశీలించారు. కమిషనర్ హరిత మాట్లాడుతూ సిటీ ఆపరేషన్ సెంటర్ భవన పనులు వేగంగా నిర్మించేలా ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.ఎస్ఈ మోహన్, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష గొప్ప వరం

చంద్రగిరి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ వైద్యాధికారులే గ్రామాల్లో పర్యటిస్తున్నారన్నారు. సెక్రటరీ మహేశ్వరయ్య, వీఆర్‌ఓ నాగరాజు, భాస్కర్ రావు పాల్గొన్నారు.

నేడు జంగావాండ్లపల్లెలో ఆరోగ్య సురక్ష

భాకరాపేట: జంగావాండ్లపల్లె సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చిన్నగొట్టిగల్లు ఎంపీడీఓ దేవేంద్రబాబు తెలిపారు.

నయనానందకరం... కల్యాణ వెంకన్న గరుడ సేవ

తుమ్మలగుంటలో వెలసిన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి గరుడ వాహన సేవ కనుల పండువగా సాగింది. స్వామివారు ప్రత్యేక అలంకరణలో మెరిసిపోయారు. దేవదేవుడిని చూసి భక్తులు తరించిపోయారు. ఆలయ ధర్మకర్త, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు నిత్యాన్నదానం తదితర విశేష సౌకర్యాలు కల్పించారు. –తిరుపతి రూరల్





గరుడ వాహనంపై కల్యాణ వెంకన్న చెంత ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు, తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డి



గరుడ వాహన సేవలో భక్త జన సందోహం



భక్తులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి



కల్యాణ వెంకన్నను అలంకరించనున్న పూమాలలకు పవిత్ర హారతి



కల్యాణ వెంకన్నకు సారె



తుమ్మలగుంటలో నిత్యాన్నదానం